విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 12 జనవరి 2025

# పోరాటయోధుడు వడ్డే ఓబన్న... వడ్డే ఓబన్న జీవితం మనకు

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్
- స్ఫూర్తిదాత వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా బీసీ కులాలకు శుభాకాంక్షలు
- పుట్టపర్తి సత్యసాయి కలెక్టరేట్ లో శ్రీ వడ్డే ఓబన్న జయంతి వేడుకలు




పుట్టపర్తి , జనవరి 11 (అనంత ప్రభ)

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న పోరాట ఫలితమే మనకు స్ఫూర్తిదాయకమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వడ్డే ఓబన్న గారి 219 వ జయంతి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కార్యక్రమానికి జేసి మంత్రి మౌర్య భరద్వాజ్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ తోపాటు ,ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ , వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,శ్రీదేవి ,డైరెక్టర్లు కటమయ్యా ,మనోహర్ నాయుడు ,బంగారు క్రిష్ణమూర్తి , సోమశేఖర్ ,యశోద రాయుడు లు హాజరయ్యారు.ముందుగా వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంత దూరం దృష్టి కలిగిన వారిని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని తన అసెంబ్లీలో కోరిన వెంటనే స్పందించి అధికారికంగా జీవో ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్డే ఓబన్న జీవితం మనకు స్ఫూర్తిదాయకమన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ వడ్డే ఓబన్న ఆదర్శంగా తీసుకొని పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి నమ్మకమైన సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకులపై వీరోచిత పోరాటం చేసి ఆంగ్లేయుల సైన్యాన్ని గడగడలాడించి చివరకు ఆయన వీరమరణం పొందాలని కొనియాడారు. అలాంటి మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. అదేవిధంగా వడ్డెర ప్రధాన సమస్యలైన వడ్డెరలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, కొండ,గుట్టలో ఉన్న రాళ్లను ఎలాంటి ప్రభుత్వ పన్నులు విధించకుండా రాయితీ తో అందించేలా ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర కమ్యూనిటీకి ప్రాధాన్యత కల్పించేలా ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్తానని తెలిపారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పోరాటయోధుడు వడ్డే ఓబన్న అని అభివర్ణించారు.దేశ రక్షణ కోసం ప్రజల అభ్యున్నతికి ఉయ్యాల వాడ నరసింహారెడ్డి వద్ద ఎంతో నమ్మకంగా సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పనిచేశారని పేర్కొన్నారు. వడ్డే ఓబన్న ఒక పోరాట యోధుడులా బ్రిటిష్ సైన్యాన్ని గడగడ లడించారన్నారు. నమ్మిన వ్యక్తుల కోసం,ప్రజల కోసం వడ్డే ఓబన్న పనిచేసి వీర మరణం పొందారని తెలిపారు. వడ్డే బాబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండగలా నిర్వహించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి కోరిక మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి వెంటనే ప్రభుత్వం అధికారంగా జీవోను ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర్లకు రాజకీయ పరంగానే కాకుండా అన్ని విషయాల్లో ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి భరోసా ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ మంత్రి భరద్వాజ్ మాట్లాడుతూ,ఓబన్న జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వడ్డే ఓబన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు చూసి చేయాలని కోరారు. అదేవిధంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు ,ఇతర రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు యశోద రాయుడు బంగారు కృష్ణమూర్తి కాటమయ్య మనోహర్ నాయుడు, వడ్డెర కుల సంఘం నేతలు రవీంద్ర ఉత్తప్ప ,జయచంద్ర మోహన్ , అంజనప్ప , కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేపరాళ్ళ చెరువు అక్రమ తవ్వకాలు రాయదుర్గం రాజ్యాంగ విరుద్ధమైన మట్టి దోపిడీ



రాయదుర్గం, జనవరి 11 (అనంత ప్రభ)

రాయదుర్గం మండలం వేపరాళ్ళ గ్రామంలోని చెరువును ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా తవ్వుతూ వందలాది ట్రిప్పుల మట్టిని ప్రతిరోజూ కర్ణాటక రాష్ట్రం మొలకల్మూరు ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపుల ద్వారా ప్రతిరోజూ లక్షలాది రూపాయలు, మొత్తంగా కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకుంటున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.

ఈ నేరపూరిత మట్టి దందాలో మట్టి తవ్వకం వైసీపీకి చెందిన నాయకుల ఆధ్వర్యంలో జరుగుతుండగా, డబ్బుల వసూలు మరియు వ్యవహార నిర్వహణ మాత్రం తెలుగుదేశం పార్టీకి చెందిన కీలక నేతలు చేపడుతున్నారనే సమాచారం కలకలం రేపుతోంది. రాజకీయంగా పరస్పర ప్రత్యర్థులమని ప్రజలను మభ్యపెట్టే వైసీపీ--టీడీపీ నేతలు, అక్రమ సంపాదన అనే ఒక్క ప్రయోజనానికి మాత్రం రాజ్యాంగాన్ని, చట్టాలను, నైతికతను త్రోసిపుచ్చి కలిసి పనిచేస్తుండటం అత్యంత ఆందోళనకరం. ఇది కేవలం రాజకీయ అక్రమమే కాకుండా, ప్రభుత్వ భూముల దోపిడీ, పర్యావరణ నాశనం, చిన్నతరహా నీటిపారుదల వనరుల ధ్వంసం, రాష్ట్ర ఆదాయానికి గండి వంటి తీవ్రమైన నేరాలకు సమానం. ఇంతటి భారీ స్థాయిలో అక్రమ మట్టి తరలింపు జరుగుతున్నప్పటికీ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, చిన్నతరహా నీటిపారుదల శాఖలకు చెందిన కొందరు అధికారులు చట్టబద్ధమైన చర్యలు తీసుకోకుండా, ఈ వైసీపీ--టీడీపీ అక్రమ జాయింట్ వెంచర్‌కు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఇది అధికార దుర్వినియోగం, విధి నిర్లక్ష్యం, నేరాలకు ఆశ్రయం కల్పించడం కిందకు వస్తుందని బీఎస్పీ స్పష్టం చేస్తోంది.

స్థానిక స్థాయిలోనే కాదు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు కూడా ఈ అక్రమ వ్యవహారంపై ఉద్దేశపూర్వకంగా కళ్ళు మూయడం మరింత అనుమానాలకు తావిస్తోంది. వందలాది, వేలాది మంది ప్రజలు ఈ అక్రమ దందాను ప్రత్యక్షంగా చూసినా, అధికార పార్టీ నేతల భయం కారణంగా నోరు విప్పలేని పరిస్థితి నెలకొనడం రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిస్థితిపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒకచోట అక్రమం బయటపడితే ఇంకొకచోట, ఒకటి ఆపితే మరోచోటా ఎక్కడో ఒకచోట నిరంతరాయంగా అక్రమ దందాలు కొనసాగుతుండటం, వాటికి అడ్డుకట్ట లేకపోవడం పాలన వైఫల్యానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో వేపరాళ్ళ చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపులను తక్షణమే నిలిపివేయాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) గట్టిగా డిమాండ్ చేస్తోంది.

అక్రమ మట్టి దందాలో పాల్గొన్న రాజకీయ నాయకులు, సహకరించిన అధికారులు, మౌనంగా ఉన్న ఉన్నతాధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

ఈ అంశాన్ని ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే న్యాయపోరాటానికి కూడా వెనుకాడబోమని బీఎస్పీ స్పష్టం చేస్తోంది. రాబోయే రోజులలో ఈ అక్రమ మట్టి దందాలను అడ్డుకునేందుకు ప్రజా ఉద్యమాలు, ఆందోళనలు, అన్ని రకాల ప్రజాస్వామ్య పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తోంది.

ప్రజాధనం, సహజ వనరుల దోపిడీని బీఎస్పీ ఎట్టి పరిస్థితుల్లో సహించదని ఈ సందర్భంగా స్పష్టంగా తెలియజేస్తోంది.

## భూసేకరణ నివేదికను తర్వగా ఇవ్వండి, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

- రైతులకు పరిహారం అందేలా చేస్తాం
- రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం
- రేనాటి వీరుడు వడ్డే ఓబన్నకు ఘన నివాళులు



ఆత్మకూరు, జనవరి 11 (అనంత ప్రభ)

జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనుల్లో భూసేకరణ వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి త్వరగా ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఇదే నెలలో పనులు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆమె రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో రామగిరి, కనగానపల్లి, ఆత్మకూరు మండలాల తహసీల్దార్లు, మండల నాయకులు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్ కు సాగునీరు అందించే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ త్రవ్వకం పనులలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ముఖ్యంగా ఆత్మకూరు, కనగానపల్లి మండలాల్లో భూసేకరణ పై ఇంకా సరైన నివేదికలు ఇవ్వలేదన్నారు. దీనిపై స్పష్టమైన వివరాలు ఇస్తే వీలైనంత త్వరగా రైతులకు పరిహారం అందుతుందన్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించే నాటికి ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నారు. కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ అధికారులు తమ పని వేగంగా చేసుకునే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇంకా స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రాజెక్టు కోసం ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురు చూస్తున్నారని.. త్వరలోనే దీనిని సాకరం చేసేలా అడుగులు పడబోతున్నాయని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

1.రేనాటి వీరుడు వడ్డే ఓబన్నకు ఎమ్మెల్యే సునీత ఘన నివాళులు

బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదట ఎదురుతిరిగిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఓబన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ యోధుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటాల గురించి భావితరాల వారు తెలుసుకోవాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సేనాధిపతిగా ఉంటూ బ్రిటీష్ వారికి ఎదురు నిలబడ్డారన్నారు. అంతటి యోధుని గురించి అందరికీ తెలియాలనే ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహిస్తోందన్నారు. వడ్డెర్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని.. వా

రి అభివృద్ధి, సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేస్తుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు

## సంక్రాంతి కానుకను అందించాలి - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున



రాయదుర్గం, జనవరి 11 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి ఇంటికి సంక్రాంతి కానుక కీట్లు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి పత్రిక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రతి కుటుంబానికి బియ్యం, కందిపప్పు, బెల్లం, నూనె, గోధుమపిండి, తదితర నిత్యవసర సరుకుల కిట్లను ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. గతంలో ఇదే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక పేర్లతో ప్రజలకు కీట్ల ను పంపిణీ చేశారని అదే తరహాలో ఇప్పుడు కూడా పేద కుటుంబానికి ఈ సంక్రాంతి కానుక కీట్లును అందించే విధంగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయం పూర్తిగా దెబ్బతిన్నదని, మరోవైపు ఉపాధి అవకాశాలు లేక ప్రజల జీవన ప్రమాణాలు రోజురోజుకీ తగ్గిపోతున్నాయని, అనేకమంది పేద ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకోలేనటువంటి దుస్థితిలో ఉన్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గతంలో మాదిరిగా ఈ ప్రభుత్వంలో కూడా ప్రతి కుటుంబానికి సంక్రాంతి కానుక కీట్లను అందించి ప్రతి పేద కుటుంబంలో సంక్రాంతి పండుగలు జరుపుకునే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు తిమ్మరాజు మధు తిప్పేస్వామి మరియు నాయకులు రామంజి అశోక్ అంజి మారెన్న తదితరులు పాల్గొన్నారు

## పురాతన శివలింగానికి ప్రత్యేక పూజలు





యాడికి, జనవరి 11 (అనంత ప్రభ)

యాడికి మండలం నిట్టూరు గ్రామంలోని కోనేటిలో వెలసిన అతి పురాతన శివలింగానికి భక్తులు శ్రద్ధాభక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులతో పాటు యాడికి మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కోనేటిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా కోనేటిని పూర్తిగా శుభ్రం చేసిన అనంతరం శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హారతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ పురాతన శివలింగాన్ని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా దేవాలయాలు, పవిత్ర స్థలాలకు పూర్వ వైభవం తిరిగి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక యువత, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ పవిత్ర స్థలాల పరిరక్షణకు అందరూ సహకరించాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు

## శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి ఇరువురి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన,జె రామ్ చరణ్ యాదవ్



శింగనమల, జనవరి 10 (అనంత ప్రభ)

శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి ఇరువురి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన,జె రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ భక్తులందరికీ 28వారాలు అన్నదానికి సహకరించిన భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాన

శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ జ్ఞాపకార్థ స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం, రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఈ ,కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ వారికి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్వామివారి భక్తులు

ఈ కార్యక్రమానికి 28రాలు. స్వామివారి భక్తుడు అన్నదనానికి, గోవిందరాయునిపేట ఏ కుల కూరగాయలు మండి ఆది నర్సింహులు టమోటా బాక్స్ కూరగాయలు, అందిస్తున్నారు అలాగే అనంతపురం కాయగూరల నారాయణస్వామి మండి వారు భాస్కర్ రాయల్, బాబయ్య, పచ్చిమిర్చి కాయలు అందిస్తున్నారు, అలాగే 28 వారాలకు అన్నదానానికి వంట చేస్తున్న

AP 4PG 12 - 1- 2026 MONDAY qxp_Layout 1 12-01-2026 07:50 AM Page 2




## ఘనంగా రేనాటి వద్దే ఓబన్న జయంతి



యాడికి, జనవరి 11 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వడ్డెర్ల నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి వద్దే ఓబన్న గారి 219వ జయంతి మహోత్సవాన్ని యాడికి మండలం వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ వడ్డెర్ల సమాజ అభ్యున్నతికి, స్వాతంత్ర్య ఉద్యమంలో రేనాటి వద్దే ఓబన్న గారు చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకంగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి గ్రామ వడ్డెర్ల సంఘం నాయకులు, మండల అధ్యక్షుడు చిన్న ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు రమణ, దేరంగుల శంకర, మక్కల శ్రీనివాసులు, రాజశేఖర్, హరినాథ్, మహేష్,రాముడు, శివ,వీరేష్,మక్కల శ్రీహరి,పెద్ద ఆంజనేయులు, నాగరాజు, రామకృష్ణ పలువురు సంఘ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు



యాడికి, జనవరి 11 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యాడికి మండలంలోని ఆడపడుచుల కోసం ఈనెల 13వ తేదీ మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగను మరింత ఉత్సాహభరితంగా జరుపుకునేలా ఈ పోటీలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పండుగ సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ ముగ్గుల పోటీల ద్వారా మహిళలకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఆకర్షణీయమైన బహుమతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాడికి టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మొదటి బహుమతిగా డబుల్ డోర్ ఫ్రిడ్జ్‌ను అందజేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొనే ఇతర మహిళలకు కూడా పలు రకాల విలువైన బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారా మహిళల ప్రతిభకు గుర్తింపు లభించడంతో పాటు, గ్రామాల్లో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు

## స్టీల్ ప్లాంట్ ఎదుట రైతుల ధర్నా



పుట్టపర్తి , జనవరి 11 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ గారి గారి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు వద్దే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, వద్దే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని కొనియాడారు.

బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడేఅబశ్రీశ్రీ ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.

ఈకార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి తో పాటు ఆర్ ఎస్ ఐ లు , ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం

పుట్టపర్తి , జనవరి 11 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా లో గత రెండు మూడు నెలల నుండి రౌడీయిజం, ఫ్యాక్షనిస్టులు, నేర ప్రవర్తన కలిగిన పాత నేరస్తులపై కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లతో ఉక్కుపాదం మోపుతుంది ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో

డీఎస్పీ, సీఐలు,, ఎస్సైలు,మొత్తం 120 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్న కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ హిందూపురం రూరల్ లేపాక్షి మండలంలోని పులిమతి పంచాయతీలో గల తిలక్ నగర్లో నిర్వహించారు.

ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, ముఖ్యంగా రౌడీ షీటర్లు, గతంలో హత్య కేసుల్లో ఉన్న ఫ్యాక్షనిస్టులు మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల ఇళ్లను పరిశీలించారు. గతంలో హత్య కేసుల్లో ఉన్న ఫ్యాక్షనిస్ట్ లు, రౌడీ షీటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి ఇకనుండి మీలో మార్పు రావాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.

నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని వాహనాలను సీజ్ చేశారు. 60 ద్విచక్ర వాహనాలు,6, ఆటోలను సీజ్ చేశారు. ఎస్పీ గ్రామసభ నిర్వహించి ప్రజలకు నేరాలు, గొడవలపై అవగాహన కల్పించారు.

ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారు మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు కార్డెన్ చర్చ్ ద్వారా పకడ్బందీ సోదాలు నిర్వహిస్తున్నామని ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా, గొడవలు పడిన చూస్తూ ఊరుకోమని అటువంటి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్పీ గారు సూచనలు.. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా చట్టానికి లోబడే వ్యవహరించాల్సిందేనని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. గత రెండు, మూడు నెలలనుగా జిల్లాలో నేరాలను నియంత్రించే లక్ష్యంతో ఈ కార్డెన్ చర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే హిందూపురం వన్ టౌన్ పరిధిలోని గుడ్డం కాలనీలో కాటన్ సెర్చ్ నిర్వహించామని అదే క్రమంలో ఈరోజు హిందూపురం రూరల్ పరిధి లేపాక్షి మండలంలోని పులిమతి పంచాయతీలో గల తిలక్ నగర్ లో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు చెప్పారు.

కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉండడం రైల్వే ట్రాక్ ,జాతీయ రహదారి సమీపంలో ఉండడం వల్ల



ఈ ప్రాంతం నేరాలకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అందుకే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నైట్ విజన్ డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలు ద్వారా 24 గంటల నిఘా మరింత కట్టుదిట్టం చేస్తామని పేర్కొన్నారు. డ్రోన్ బీట్ మరింత పెంచుతామన్నారు.

ఈ ప్రాంతంలో గతంలో ఒక రౌడీషీటర్ మరణించగా, మరో రౌడీషీటర్ ప్రస్తుతం పెనుగొండ సబ్ డివిజన్ పరిధిలోని రోద్దం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నట్లు తెలిపారు.

2024 లో ఈ ప్రాంతంలో హత్య కేసు నమోదయిందని, ఇందులో ముద్దాయిలుగా ఉన్న వారికి ఎస్పీ గారు కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. మూడు నాలుగు సంవత్సరాలలో సుమారు 28 నేరాలు చోటు చేసుకున్నట్లు వివరించారు. గ్రామాల్లో గొడవలు అల్లర్లు చేస్తే చూస్తూ ఊరుకోమని అటువంటి వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. రాజకీయ కులాల పేరుతో గొడవలకు తావు లేకుండా ప్రజలు చట్టానికి లోబడి ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఈ ప్రాంతంలోనే ప్రధాన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని గొడవలు చేస్తే అన్ని రికార్డు అవుతాయని పోలీసులు కళ్ళుగప్పి ఎవరు తప్పించుకోలేరని స్పష్టం చేశారు. నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో రాత్రింబవళ్లు నిఘా కొనసాగుతుందని తెలిపారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అక్కడ నుంచి ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసే సమయంలో పూర్తి పత్రాలు తప్పనిసరిగా పరిశీలించుకుని తీసుకోవాలన్నారు. నేరాలకు పాల్పడిన వారి వాహనాలు కొనుగోలు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు.

అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గాని నేరం జరిగే అవకాశం గానీ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలను కోరారు. ప్రజలు ఎలాంటి గొడవలు సమస్యల్లోకి వెళ్లకుండా కలిసికట్టుగా అందరూ ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు, హిందూపురం డిఎస్పి కేవీ మహేష్, సీఐలు జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, కరీం, రాజ్ కుమార్, ఎస్ఐలు నరేంద్ర, శ్రీధర్ స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల (2005-2006) ఆత్మీయ సమ్మేళనం






- జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్య నేర్పిన గురువులకు ఘన సన్మానం
- అలనాటి విద్యా బోధనను తలపించేలా
- కళ నృత్యా గీతాలతో అలరించిన చిన్నారులు

కూడేరు, జనవరి 11 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం రోజున 2005-2006 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా గురువులైన నబిరసూల్,సౌభాగ్యవతి, వెంకటనరసమ్మ,ప్రవీణ్ రెడ్డి, జయరాములు, శివశంకర్, కిష్టప్ప , శ్రీనివాసులు (ఉపాధ్యాయుల)కు శాలువాలు కప్పి పూలహారాలతో అభినందించారు. అనంతరం అలనాటి విద్యాబోధనను తలాపించేలా చిన్నారులు నాట్య కళా నృత్యాలు గీతలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థి, విద్యార్థినిలు మాట్లాడుతూ మేము విద్య ను అభ్యసించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సుదీర్ఘకాలం అనంతరం మళ్లీ పూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనంతో ఈ పాఠశాల నందు అన్న, తమ్ముల్లు ,అక్క చెల్లెలు, అనే సోదర సోదరీ భావంతో కలవడం చాలా ఆనందంగా ఉందని,నాడు ఇదే పాఠశాల నందు ఒకరికి ఒకరు స్నేహపూర్వకంగా సోదర, సోదరి భావంతో కలిసిమెలిసి చదువుకునేవారమని నాటి తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక సందర్భంగా అందరూ ఒకే చోట కలవడం చాలా ఆనందంగా ఉందని చదువుకొనే చిన్న వయసు నుండే తల్లిదండ్రులు లాగా విద్యాబుద్ధులు నేర్పి మాకు బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దినటువంటి గురువుల ను ఎన్నటికీ మరువలేమని మేము ఈరోజు ఉద్యోగు రిత్య ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా వివిధ వృత్తులతో స్థిరపడినందుకు చాలా సంతోషంగా ఉందని గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, విద్యార్థినిలు ఆత్మీయ కలయిక సందర్భంగా ఉపాధ్యాయులకు మరియు ఒకరికి ఒకరు అభినందనలు తెలియజేసుకున్నారు.

## ఆదివారం రోజున శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కి విశేష పూజ నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు, జనవరి 11 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం సంధర్భంగా స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ, మరియు కుజదోష కాలసర్పదోష, సర్పదోష, నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం మరియు హెూమము నందు పాల్గొనడమైనది.

## రేనాటి వీరుడు వద్దే ఓబన్నకు ఘన నివాళులు



కూడేరు, జనవరి 11 (అనంత ప్రభ)

కూడేరు మండలం చోళసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డీ రమాదేవి భర్త వద్దే రాజు ఆదివారం రోజున అనంతపురం నగరంలోని జరిగిన రేనాటి వీరుడు వద్దే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులైన రేనాటి వీరుడు వద్దే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదట ఎదురుతిరిగిన రేనాటి యోధుడు వద్దే ఓబన్న అని వారు అన్నారు. స్వాతంత్ర పోరాటంలో వద్దే ఓబన్న పోరాటాల గురించి భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సేనాధిపతిగా ఉంటూ బ్రిటీష్ వారికి ఎదురు నిలబడ్డారన్నారు. అంతటి యోధుని గురించి అందరికీ తెలియాలనే ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహిస్తోందన్నారు. వడ్డెర్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని.. వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేస్తుందని వారు గుర్తు చేశారు

## వద్దే ఓబన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




రాయదుర్గం, జనవరి 11 (అనంత ప్రభ)

స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వడ్డె ఓబన్న గారి వీరత్వం, త్యాగస్ఫూర్తి యువతకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి భావనలను తరతరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ కౌన్సిలర్ బండి భారతి,తదితరులు పాల్గొన్నారు

## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ..



రాయదుర్గం, జనవరి 11 (అనంత ప్రభ)

జనవిజ్ఞాన వేదిక వార్షిక క్యాలెండర్ ను డైరీ ని ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక సమైక్య కేంద్ర భవన్లో జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు అయ్యుబుఖాన్, గౌరవ సత్యనారాయణ, కలుగోడు వీరేష్, అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు , శివనంద, ఇతర జీవివి కార్యకర్తల మధ్య ఆవిష్కరించారు. జిల్లా పరిశీలకులుగా వచ్చిన కేశీచే లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల్లో, విద్యార్థుల్లో, యువకుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని జిజ్ఞాసను పెంచడంలో జనవిజ్ఞాన వేదిక కృషి మరింత పెరగాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుండి శాస్త్రీయ దృక్పథం పెంచడం వల్ల శాస్త్రీయ పౌర సమాజం నిర్మితమవుతుందని, ప్రశ్నించేతత్వం అలవర్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రోశయ్య,జగదీష్, ఎంజి వీరన్న, చక్రప్ప, గంగిరెడ్డి గారు, నాగేంద్ర గారు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బోయగిరిజమ్మ



అనంతపురం , జనవరి 11 (అనంత ప్రభ)

ఈరోజు సత్యసాయి జిల్లాకు విచ్చేసిన వైఎస్సార్సీపి పార్లమెంట్ సమన్వయకర్త మిథున్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయగిరిజమ్మ గారు..

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

రాయదుర్గం, జనవరి 11 (అనంత ప్రభ)

గత యూపీఏ ప్రభుత్వం 2005లో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేది ఒక హక్కుల ఆధారిత చట్టం , ఇది ప్రతి గ్రామీణ కుటుంబానికి వేతన ఉపాధిని కోరే చట్టపరమైన హక్కును, హామీని ఇస్తుంది.

రాయదుర్గం నియోజకవర్గం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి

డిమాండ్ చేసిన 15 రోజులలోపు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం చట్టబద్ధంగా బాధ్యత వహిస్తుంది , అలా చేయడంలో విఫలమైతే నిరుద్యోగ భత్యం చెల్లించబడుతుంది ఈ చట్టపరమైన హక్కే వీ+బీ=జు+ూా యొక్క ముఖ్య లక్షణం మరియు ఉద్దేశం.

ఈ పథకానికి తూట్లు పొడుస్తూ ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త

వికసిత్ భారత్ జి రాం జీ చట్టం ఎంజిఎన్ఆర్ఇజిఏ యొక్క ముఖ్య లక్షణాన్ని ప్రాథమికంగా ఆ చట్టం నుండి బయటపడేస్తోంది.

ఈ కొత్త పథకం పేదల పనికి చట్టపరమైన హామీని తొలగిస్తుంది, కేంద్ర ప్రభుత్వంతో నిర్ణయం తీసుకోవడానికి కేంద్రీకరిస్తుంది, గ్రామసభలో మరియు పంచాయతీలను బలహీన పరుస్తుంది, కేంద్రం యొక్క వేతన సహకారాన్ని దాదాపు 90 శాతం నుండి 60% కి తగ్గిస్తుంది, తద్వారా రాష్ట్రాలు మరియు కార్మికులపై ఆర్థిక భారాన్ని



మోపుతుంది.

ఈ పథకంలో కేవలం మన జాతిపిత మహాత్మా గాంధీ గారి పేరు తొలగించడమే కాదు పేదలకు సంజీవిని అయిన పాత చట్టానికి విరుద్ధంగా తూట్లు పొడుస్తూ కార్మిక గౌరవం మరియు గ్రామ స్వయం పాలన విలువలను నేరుగార్చే ప్రయత్నం గా కాంగ్రెస్ పార్టీ గుర్తించింది.

అందువలన ఎంజిఎన్ఆర్ఇజిఏ బచావో సంగ్రామ్ అంటే మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించండి అన్న పిలుపుతో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గతంలో ఆర్ డి టి సంస్థ మూతపడే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని చట్టాలు , నిర్ణయాల వల్ల ఆర్డిటి సేవలకు అంతరాయం ఏర్పడితే, ఎలాగైతే ఆర్డిటి సంస్థ లబ్ధిదారులందరూ ఏకతాటి పైన నిలిచి అనంతపురం నగర దిగ్బంధం చేశారో అలాగే ఇప్పుడు కూడా గ్రామ గ్రామాన మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి పథకం లబ్ధిదారులందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ రాబోయే జనవరి 30వ తారీఖున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు అనంతపురం పట్టణ నడిబొడ్డున చేయబోతున్నారో అక్కడికి మీరంతా స్వచ్ఛందంగా వచ్చి సంఘీభావం తెలపాలని అలాగైతేనే పేద ప్రజల పెన్నిధి మరియు పేద ప్రజల సంజీవిని లాంటి ఎంజిఎన్ఆర్ఇజిఏ చట్టం మళ్లీ కొనసాగుతుంది లేదంటే పెట్టుబడిదారులకు భూస్వాములకు పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చే విధంగా ఉన్న కొత్త చట్టం వికసిద్భారత్ జి రామ్ జి పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలపైన ఆర్థిక భారం పెంచి ఈ పథకానికి తూట్లు పొడవడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఒక పథకమే లేకుండా నిర్వీర్యం చేయాలనే ఎన్డీఏ కుట్రని తిప్పి కొట్టాలని గతంలో కూడా పంజాబ్ మరియు హర్యానా రాష్ట్రాలు రైతులు రోడ్లపైకి వచ్చి తమ నిరసన వ్యక్తం చేయడం ద్వారా రైతు వ్యతిరేక చట్టాలను మోడీ గారి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం జరిగింది, కాబట్టి గ్రామ ప్రజలందరూ ప్రతి ఒక్క మహాత్మా గాంధీ భారత జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లబ్ధిదారులందరూ ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని గౌని ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు







## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలౌ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సహాయపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు
తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్
బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మార్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్లు పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

## వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా
మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము
కావాల్సిన పదార్థాలు
పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా
పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................

కివీ ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా
కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.




## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

పీచు ఆహారం
ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్‌జి
వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

## రోగనిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తప్పనిసరిగా తీసుకోవాల్సిందే



వాతావరణం మారినప్పుడు కొంతమంది వ్యాధుల బారిన పడే అవకాశాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు ఈ సమయంలో త్వరగా ఇన్ఫెక్షన్ బారిన పడతారు. బయటి ఆహారం తినడం వల్ల త్వరగా అనారోగ్యానికి గురవుతారు. వైరల్ ఫీవర్, జలుబు, గొంతు నొప్పి, కడుపు ఇన్ఫెక్షన్, కఫం సమస్య మొదలవుతాయి. ఇంటి నివారణ చిట్కాలతో సింపుల్ గా వీటి నుంచి బయట పడొచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు ఈ మూలికలు చక్కగా పని చేస్తాయి.

అశ్వగంధ

వితనియా సోమ్నిఫెరా అని కూడా పిలుస్తారు. అశ్వగంధ ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే ఒక ప్రసిద్ధ మూలిక. ఇది తరచుగా అడాప్టోజెన్‌గా ఉపయోగించబడుతుంది. ఆరోగ్యాన్ని ఇచ్చే సహజ పదార్థం. వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షించే యాంటీ వైరల్ గుణాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. పౌడర్ రూపంలో తీసుకోవచ్చు. కొద్దిగా పంచదారతో పాటు పాలలో అశ్వగంధ పొడి కలుపుకుని తీసుకోవచ్చు. ఉత్తమ ప్రయోజనాలు పొందేందుకు ఈ పాలు రాత్రిపూట తీసుకుంటే మంచిది.

శొంఠి

ఎండిన అల్లం యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్స్ నుంచి మిమ్మల్ని రక్షించడానికి బాగా పని చేస్తుంది. శొంఠి పాలు తాగితే ఎంతటి జలుబు, దగ్గు, కడుపు ఉబ్బరం సమస్య అయినా చిటికెలో తగ్గిపోతుందని నిపుణులు సూచిస్తారు. ఇందులో విటమిన్ ఏ, సోడియం, ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, కాల్షియం, జింక్ ఉన్నాయి. రోగనిరోధక వ్యవస్థని బలోపేతం చేస్తుంది. జింజె రోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. %ఎ%యాంటీ మైక్రోబయల్ లక్షణాలని కలిగి ఉంటుంది. వైరస్ లతో పోరాడుతుంది.

అర్జున్ బార్క్

అర్జున్ బెరడుని టెర్మినలియా అర్జున అని కూడా పిలుస్తారు. ఇది ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే అద్భుతమైన మూలిక. అర్జున్ చెట్టు బెరడు శతాబ్దాలుగా ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, కాపర్, జింక్, పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవన్నీ రోగనిరోధక శక్తిని పెంచడంలో దోహదపడతాయి. దీన్ని తీసుకుంటే జలుబు, జ్వరం, ఒళ్ళు నొప్పులు వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ లక్షణాలను తగ్గిసాయి.


పసుపుజి

ఎన్నో ఏళ్ల నుంచి పసుపుని ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. భారతీయులు వంటల్లో తప్పనిసరిగా వేసుకుంటారు. పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. రోగనిరోధక వ్యవస్థని బాలహీనపర్చే కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడుతోంది. వేడి పాలతో కలిపి పసుపుని తీసుకుంటే జలుబు, గొంతు నొప్పి తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

ఈ వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం కోసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చకాయ, కొబ్బరి నీళ్ళు, చెరుకు రసం వంటి వాటిని తీసుకుంటూ మిమ్మల్ని మీరు హైడ్రేట్ గా ఉంచుకోవాలి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే ఆషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com